క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడులో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పరమేశ్వరరావు తెలిపారు. లైన్ల మరమ్మతులు, నూతన స్తంభాల ఏర్పాటు నిమిత్తం పటేల్‌నగర్, సాయి నగర్, హనుమాన్‌నగర్, టెంపుల్ ఏరియా, ఫ్లైఓవర్ దిగువ ప్రాంతం, రైల్వేస్టేషన్ కట్ట ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెనమలూరు: మండల కేంద్రంలో గ్రామంలో బాలిక అదృశ్యం కావటంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కాలువ కట్ట పై షేక్.ఆయేషాబేగం తన కుటుంబ సభ్యులతో నివశిస్తుంది. ఆమె రెండవ కుమార్తె (16) పెనమలూరు పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. అయితే ఈ నెల 25వ తేదీ తల్లి ఇంట్లో ఫోన్ మాట్లాడుతున్న సమయంలో బాలిక ఇంటి నుంచి బయటకు వచ్చి అదృశ్యమయింది. ఆమె కోసం వెతుకగా ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

ఆర్థిక సహాయం అందజేత

రామవరప్పాడు: నున్న దోబి కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ బాధితుడు బాలస్వామిని గురువారం పలువురు నాయకులు పరామర్శించి రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత రెండు రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బాలస్వామికి గాయాలయ్యాయి. దీంతో ఎంపీటీసీ సభ్యురాలు బొంతు సరోజిని, సాంబిరెడ్డి, వార్డు సభ్యులు కాటూరి శ్రీనివాసరావు, షేక్ సైదాబీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

పెనమలూరు: మండలంలోని పెదపులిపాక గ్రామంలో వేంచేసి ఉన్న విజయ రాజరాజేశ్వరి దేవస్థానంలో వాసుదేవానందగిరిస్వామీజీ ఆధ్వర్యంలో చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం చేశారు. మాఘమాసం శుక్లపక్ష పంచమిలో అమ్మవారు జన్మించారని ఈ సమయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయటం వలన అపారమైన జ్ఞానం లభిస్తుందన్నారు. అమ్మవారికి అలంకరణ చేసి పాలతో అభిషేకం చేశారు. సరస్వతిదేవి, వినాయకుడు, మహావిష్ణువు, పరమ శివుడు, సూర్యభగవానుడికి చిన్నారులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యనమలకుదురులో పెనమలూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేశారు. గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి, సత్యభామ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో అక్షరాభ్యాసం చేశారు. ఆర్యవైశ్య సంఘం చిన్నారులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్స్, పూజా సామగ్రి పంపిణీ చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచూరి ఆంజనేయులు, సభ్యులు పాల్గొన్నారు.

షాదీఖానా పై అంతస్తుకు శంకుస్థాపన



గన్నవరం: ఇస్లాంపేటలోని షాదీఖానా భవనం పై అదనపు అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ చేతుల మీదుగా గురువారం శంకుస్థాపన చేశారు. తొలుత ముస్లిం మత పెద్దలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలశౌరి నిధులు రూ. 10 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన పై అంతస్తు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. షాదీఖానాలో ముస్లింలు కార్యక్రమాలు చేసుకునేందుకుగాను మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణ పనులకు నిధులు సమీకరణకు కృషి చేసిన జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసానితో పాటు కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఎంపీపీ అనగాని రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ రఫీ మత పెద్దలు పాల్గొన్నారు.

రియాన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

ఇటీవల బెంగళూరులో జరిగిన రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో వెండి పతకం సాధించిన షేక్ రియాన్‌ను, కోచ్ కబీర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. విజయవాడ రూరల్ జెడ్పీటీసీ సభ్యులు కాకర్లమూడి సువర్ణ రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు రత్నం పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

కంకిపాడు: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పునాదిపాడు సర్పంచ్ మునిబోయిన విజయకుమారి సూచించారు. పంచాయతీ పరిధిలో నూతనంగా నియమితులైన వలంటీర్లకు గురువారం నియామకపత్రాలను అందించారు. మాజీ సర్పంచ్ మునిబోయిన వెంకటేశ్వరరావు, ఈఓ బి.వెంకటేశ్వరరావు, మునిరాజు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



యనమలకుదురులో ఎస్ఐ శేషుకుమార్, విద్యార్థులు



పోరంకి మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు చేస్తున్న కమిషనర్ ప్రకాశరావు



గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో భార్గవి, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి



కానూరు షామ్‌రాక్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో విజయకుమార్

పెనమలూరు: మండలంతో పాటు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. యనమలకుదురు గ్రామం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఎస్ఐ శేషుకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులకు చాక్లెట్లు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కోసూరి నరేష్ కుమార్, వైఎస్సార్ సీపీ నేతలు వెలగపూడి వరప్రసాద్, మరీదు శ్రీనివాసరావు, గుమ్మడి విజయ్‌కుమార్, యార్లగడ్డ వీరబాబు, లంకా కోటేశ్వరరావు, కరీంబాబు, పాస్టర్ బాబూరావు పాల్గొన్నారు. తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎన్.ప్రకాశరావు జాతీయ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నేతలు మంచినేని పరమేష్, కటికల క్రిస్టోఫర్, అర్జున్‌రెడ్డి, చుండూరు శేఖర్ బాబు, తాళ్ల నరేంద్ర, చాగంటిపాటి శివరామకృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు అందించారు. కానూరు సచివాలయం నాలుగులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు జాతీయ జెండాను ఎగురవేశారు. నేతలు చాంద్‌బాషా, రెహమాన్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ టీవీ సతీష్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సునీతాశర్మ సిబ్బంది గణతంత్ర వేడుకలు చేశారు. కానూరు షామ్‌రాక్ పాఠశాల, పోరంకి విజ్ఞాన్‌భారత్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు చేశారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి దేశభక్తి గీతాలు ఆలపించారు. యనమలకుదురు శేషమాంబ ఆశ్రమం వద్ద సీపీఎం నేతలు జాతీయ జెండాను ఎగురవేశారు. నేతలు ఉప్పాడ త్రిమూర్తి, షేక్.కాశిం, వాటపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

రామవరప్పాడు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భార్గవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వాటి అమలు తీరును వివరించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిడమానూరు, రామవరప్పాడు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. నిడమానూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ శీలం రంగారావు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఎనికేపాడులో సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, ప్రసాదంపాడులో సర్పంచ్ సర్నాల గంగారత్నం బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

గన్నవరం రూరల్: సూరంపల్లి పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ పులపాక బాబూరావు, తెంపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ కొలుసు శిరీషా సూరంపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు, మాదలవారిగూడెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద సర్పంచ్ బుద్దాల లక్ష్మీ ప్రసన్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాపూజీ మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కందిమళ్ళ రాఘవ, దీక్షా, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



సూరంపల్లిలో రిపబ్లిక్‌డే వేడుకలు

ఉయ్యూరు: గణతంత్ర వేడుకలు అంతటా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణపతాకం గురువారం రెపరెపలాడింది. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ ఎన్.విజయ్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టుపై న్యాయమూర్తి సిహెచ్ కిషోర్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ఎంపీడీఓ విమాదేవి, తహసీల్దార్ మస్తాన్, పట్టణ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వీర ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఫ్లోరా పాఠశాలలో పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ లావణ్య, హనుమంతరావు, వైస్ ప్రిన్సిపల్ సదాశివరావు బహుమతులు అందించారు. సచివాలయాల్లో ఆయా గ్రామాల కార్యదర్శులు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

కంకిపాడు: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో గురువారం త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ టీవీ సతీష్, ఎంపీడీఓ పి. అనూష, జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, ఎంఈఓ కనకమహాలక్ష్మి, ఈఓఆర్‌డీ దుర్గాప్రసాద్, ఏఓ ఉదయ్‌భాస్కర్ పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈడుపుగల్లు జెడ్పీ పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు బూరగ బాలాజీ, షేక్ అమీనాబి పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఉప్పలూరు పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, పాలకవర్గ ప్రతినిధులు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈడుపుగల్లు నలంద పాఠశాలలో ప్రిన్సిపాల్ జె.పద్మావతి త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కోలవెన్ను మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులు యోగ ప్రదర్శన ఇచ్చారు. సంక్రాంతి సంబరాలు, ఎస్ఏ 1లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సర్పంచ్ సిహెచ్ సురేష్‌కుమార్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పీ.నీలిమ, హెచ్ఎం శౌంతి మాధవరావు పాల్గొన్నారు. మంతెన పంచాయతీ వద్ద సర్పంచ్ వీరంకి వెంకట రమణ, పీఏసీఎస్ చైర్మన్ పటాకుల శ్రీనివాసరావు, ఎంపీటీసీ బండి శ్రీనివాసరావు, కన్వీనర్ కూరపాటి శామ్యూల్, కార్యదర్శి కూర్మారావు పాల్గొన్నారు. కంకిపాడు ప్రధాన సెంటరులో సింహాల బొమ్మ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా సాగింది.



కంకిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న దృశ్యం



జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో పతాకావిష్కరణ చేస్తున్న హెచ్‌ఎం



వైఎస్సార్ సీపీ ఆఫీస్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న నేతలు

సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి బండి నాంచారయ్య, నాయకులు బాకీ రాజు, వంకదారు చిట్టిబ్బాయ్, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో అగ్రి బోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, యార్డు కార్యదర్శి శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి పీఎం కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ అవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, మాజీ సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, పార్టీ మండల కార్యదర్శి సర్నాల ఆంజనేయులు, సచివాలయ కన్వీనర్ జలసూత్రం రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎన్. రవీంద్రభవాని, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం సిహెచ్. అనిత, దావాజిగూడెం జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం ఆర్. విజయరామరావు జెండా ఎగురవేశారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, సర్పంచ్ బడుగు బాలమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నిడమర్తి రామారావు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న తహసీల్దార్ టీవీ సతీష్



పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న దృశ్యం



ఉంగుటూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సరోజిని

బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు చిగురుపాటి కుమారస్వామి, వీఎస్. సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్, హెచ్‌సీఎల్‌లో హెచ్‌ఆర్ హెడ్ సుంకర రాజేష్ , సీపీఐ కార్యాలయంలో గొంది శోభనచలపతిరావు పతాకావిష్కరణ చేశారు. సబ్‌కోర్టులో జరిగిన వేడుకల్లో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వడ్లమూడి సరోజిని, ఎండీఓ శేషగిరిరావుతో కలసి జెండా వందనం చేశారు. తహసీల్దార్ వనజాక్షి తన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, పార్టీల నాయకులు గణతంత్ర వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేశారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: రెవెన్యూ కార్యాలయంలో ఉప తహసీల్దార్ వెంకట రమణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వాసా వెంకటేశ్వరరావు, అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ జీఆర్ మోహనరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకరావు, భారతీయ స్టేట్ బ్యాంక్‌లో చీఫ్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యా సంస్థల్లో జాతీయ పతాకం ఎగరవేశారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

గన్నవరం రూరల్: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ తెలిపారు. అన్నవరపు ప్రకాశం, వీరమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నవరపు ప్రకాశం 26వ వర్ధంతి సందర్భంగా ముస్తాబాద జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన గ్రామస్తులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పేదలకు వరం అని చెప్పారు. 108 వాహనం, వేలాది రకాల రోగాలకు ఉచిత వైద్యం, గ్రామీణ ప్రాంతాలకు వైఎస్సార్ ఆరోగ్య క్లినిక్‌లు, వేలాది మంది సిబ్బంది నియామకం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుణ్యమేనన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించిన జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపుఎలిజబెత్ రాణిని, డీబీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావును అభినందించారు. డాక్టర్‌లు అన్నవరపు విజయలక్ష్మీ, సుమంత్‌కుమార, అన్నవరపు ధనలక్ష్మీ, రిత్విక్, శిప్రసాద్, ఉదయతేజ, భాగ్యలక్ష్మీ, సూరెడ్డి అరవింద సేవలందించారు. సర్పంచ్ రాధాకృష్ణ, ఎంపీటీసీలు భాగ్యరాజ్, మున్ని, పీఎంపీ అధ్యక్షుడు కందుల రాజేష్ కుమార్, హెచ్‌ఎం ఎంవీ సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మేచినేనిబాబు, మేడసాని శ్రీనివాస్ చౌదరి, సూరెడ్డి మణిమ్మ, కైలే శివకుమార్, ఆదిలక్ష్మీ, కనగాల ప్రసాద్, షేక్ బాజీ, ప్రదీప్‌దాస్, కూరేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో పింగళి వెంకయ్య విగ్రహావిష్కరణ



హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వేలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహావిష్కరణ గురువారం ఘనంగా జరిగింది. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహాన్ని గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించారు. జాతీయ జెండా ప్రచారకర్త షేక్ మాబు సుభాని (జెండా సుభాని) చేతుల మీదుగా పింగళి విగ్రహాన్ని ఆవిష్కరించారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పోణంగి సాయి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో పింగళి వెంకయ్య జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం జాతీయ జెండా ప్రచారకర్త షేక్ మాబు సుభానిని సత్కరించారు. వృత్తిరీత్యా టైలర్‌గా పని చేసే మాబు సుభాని దేశభక్తి నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. వేలాది జాతీయ జెండాలను స్వయంగా తయారు చేసి పాఠశాలలు, విద్యార్థులకు పంపిణీ చేశారని చెప్పారు. పింగళి వెంకయ్య, త్రివర్ణ పతాకం విశేషాలను విస్తృతంగా ప్రచారం చేశారని కొనియాడారు. అనంతరం జరిగిన జాతీయ పతాక దేశభక్తి గీతాలాపన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, మానవత హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చక్కా సుబ్బారావు, బెజవాడ శ్రీరామ్మూర్తి, సీనియర్ సభ్యులు నారగాని కొండలరావు, పొట్లూరి శేషాచలం, వేగిరెడ్డి సూర్యనారాయణ రావు, దయాల ప్రభాకరరావు, వడ్డీ రాజేశ్వర రావు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉయ్యూరు ఆర్డీవో విజయకుమార్



కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఈ సాయి



ఏడీఏ రాధాకృష్ణమూర్తికి అవార్డు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా



సీఎండీ పద్మాజనార్థన్ రెడ్డి నుంచి అవార్డు తీసుకుంటున్న పూర్ణచంద్రరావు

పెనమలూరు: వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ అపరిజితాసింగ్ అవార్డుతో పాటు పంశంసా పత్రాలు అందచేశారు. తాడిగడప మున్సిపల్ కమిషనర్ ఎస్.ప్రకాశరావుకు, పెనమలూరు మండల వైద్యాధికారి రవికుమార్, ఆర్ఐ రమేష్, మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న సాయిరామ్‌మోహన్, సాయిసుధాకర్‌బాబు, ఆదిల్‌ఉన్నీసా, టి.పద్మావతి సేవలు గుర్తించి కలెక్టర్ ప్రశంసా పత్రం అందచేశారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: వినియోగదారులతో అత్యుత్తమ సత్సంబంధాలు నిర్వహిస్తున్నందుకు హనుమాన్‌జంక్షన్ విద్యుత్ సబ్ డివిజన్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.శ్రీనివాసరావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని విద్యుత్ సౌధలో ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మ జనార్ధనరెడ్డి చేతుల మీదుగా గురువారం ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సబ్ డివిజన్‌లోని పలువురు విద్యుత్ అధికారులు అభినందనలు తెలిపారు.

గన్నవరం రూరల్: నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సేవలను లబ్ధిదారులకు అందిస్తూ విశేష కృషి చేసిన గన్నవరం హౌసింగ్ ఏఈ శ్రీకాకుళపు సత్యన్నారాయణ (సాయి)కి గురువారం కలెక్టర్ రంజిత్ బాషా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందజేశారు. మచిలీపట్నంలో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో కలెక్టర్, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు చేతుల మీదుగా సాయి ఈ పురస్కారం అందుకున్నారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, హౌసింగ్ ఉద్యోగులు ఆయనను అభినందించారు.

కంకిపాడు: జిల్లా ఉత్తమ వీఏఏగా పునాదిపాడు రైతుభరోసా కేంద్రం వీఏఏ కె.పావని పురస్కారం అందుకున్నారు.



పద్మ జనార్ధన రెడ్డి చేతుల మీదగా పురస్కారం అందుకుంటున్న డీఈఈ శ్రీనివాసరావు



అవార్డు తీసుకుంటున్న ఆర్ఐ రమేష్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా పావని గురువారం ఉత్తమ వీఏఏ పురస్కారం, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పావని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పురస్కారం లభించిన స్ఫూర్తితో పనిచేస్తానన్నారు. రైతులకు ఆర్‌బీకేల ద్వారా అందాల్సిన అన్ని సేవలను అందిస్తూ, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తామన్నారు.

రామవరప్పాడు: ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి జె. రాజేంద్రప్రసాద్ కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా పయనించడానికి తన వంతు కృషి చేసినందుకు ఈ అవార్డు అందజేశారన్నారు.

పెనమలూరు: విద్యుత్ శాఖ కానూరు సబ్‌డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న డెప్యూటీ ఈఈ ఎం.పూర్ణచంద్రరావుకు ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు ప్రదానం చేశారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ సౌధాలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మాజనార్ధన్‌రెడ్డి ఎం.పూర్ణచంద్రరావుకు ప్రశంసాపత్రం, అవార్డు ప్రదానం చేశారు. విద్యుత్ వినియెగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా నిరంతరం అందించారు. ప్రస్తుతం ఉన్న 14 సబ్‌స్టేషన్‌లతో పాటు అదనంగా ఐదు సబ్‌స్టేషన్‌ల నిర్మాణం చేశారు. సబ్‌డివిజన్ పరిధిలో 830 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. కానూరు కొత్త ఆటోనగర్‌లో పరిశ్రమలకు ప్రత్యేకంగా 11 కేవీ ఫీడర్ ప్రారంభించి విద్యుత్ సమస్య నివారించారు. ప్రతి సర్వీస్ సీలింగ్ చేసి ఆన్‌లైన్ చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు తీసుకున్న చర్యలకు గాను అవార్డు వచ్చింది.

గన్నవరం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా వెటర్నరీ వైద్య సేవలను అందించినందుకు గన్నవరం వెటర్నరీ ఏడీఏ కాట్రగడ్డ రాధాకృష్ణమూర్తికి గురువారం మచిలీపట్నంలో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మెరిటోరియస్ అవార్డు అందజేశారు. ఏడీఏగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాధాకృష్ణమూర్తి వెటర్నరీ సేవలను మారుమూల ప్రాంతాల్లో రైతాంగానికి అందించేందుకు విశేష కృషి చేశారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా సిబ్బందిచే అమలు చేయించారు.

ఉంగుటూరు: వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులకు కలెక్టర్ రంజిత్ బాషా ఉత్తమ సేవా పురస్కారాలు గురువారం అందజేశారు. తహసీల్దార్ వనజాక్షి, ఉంగుటూరు ఎస్ఐ జి.రాజు, అముదాలపల్లి గ్రామ సర్వేయర్ సాయి, ఆత్కూరు ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రమీల ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

నేడు పి. నైనవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం పి. నైనవరంలో శుక్రవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యే వంశీమోహన్ గడప గడపకు పర్యటించి ప్రభుత్వ పథకాలు వివరిస్తారని, సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనాలని కోరారు.

పత్రికా ప్రకటన